# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది : ఫిబ్రవరి 29, 2016

విజయవాడ.

## కార్పోరేట్లకు రాయితీలు, ప్రజలకు పన్నులు

నేడు పార్లమెంటులో 19,78,060 కోట్లతో ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇందులో నాన్‌ప్లాన్ 14,28,050 కోట్లు కాగా, ప్లాన్ 5,50,010 కోట్లుగా పేర్కొన్నారు. పారిశ్రామిక ఉత్పత్తి పడిపోవటం, వ్యవసాయ రంగం తిరోగమనంలో ఉండటం, ఎగుమతులు తగ్గిపోవటం, ఎన్.పి.ఎల పెరుగుదల బెడదతో బ్యాంకుల నుండి అప్పులు లభ్యంగాకపోవటం నేపధ్యంలో ఈ బడ్జెట్ ప్రతిపాదించబడింది. తగ్గిన ప్రభుత్వ ఆదాయాన్ని పూడ్చుకోవటానికి పన్నుల పరిధిని పెంచే మార్గాన్ని ఈ బడ్జెట్ ఎంచుకొన్నది. పన్నుల ద్వారా 2014-15లో 9,03,615 కోట్లు రాబడి వస్తే, అది 2015-16లో 9,47,508 కోట్లకు పెరగ్గా, ఇపుడు 10,54,101 కోట్లకు పెంచింది. అంటే గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఒక్కసారిగా 1,06,593 కోట్లు పన్నుల ద్వారా ప్రజలపై అధనంగా భారం మోపుతోంది.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనం మన ఆర్థిక వ్యవస్థ మీద తీవ్ర ప్రభావాన్ని కలిగిస్తున్న నేపధ్యంలో ఎగుమతులు పూర్తిగా పడిపోయాయి. ప్రభుత్వ రంగ పెట్టుబడులు వ్యవసాయంలోనూ, పారిశ్రామిక రంగంలోనూ పెంచటం ద్వారా మన ఆర్థిక వ్యవస్థకి జవసత్వాలు సమకూర్చవచ్చు. కాని అందుకు భిన్నంగా ఈ బడ్జెట్ రెవెన్యూ డిఫిషిట్‌ను తగ్గించి అందుకు అవకాశం లేకుండా చేసింది. రెవెన్యూ డెఫిషిట్ 2014-15లో 2.9గానూ, 2015-16లో 2.5గానూ ఉన్నదాన్ని ఇపుడు 2.3కి తగ్గించింది.

మొత్తం 19,78,060 కోట్లుగా ఉన్న బడ్జెట్‌లో 5.5 లక్షల కోట్లు బడాబాబుల పన్ను బకాయిలు కొనసాగుతున్నా చర్యలు లేవు. ఈ సంవత్సరంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో 1.04 లక్షల కోట్లు మొండి బకాయిలుగా ఉంటే బ్యాంకుల ఆర్థిక స్థితి గతులను మెరుగు పరచటానికి ప్రజల సొమ్ము 25వేల కోట్ల రూపాయిలు బ్యాంకులకు బెయిలవుట్ ప్రకటించింది. దీంతోపాటు రోడ్లు తదితర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మూలబడ్డ ప్రాజెక్టులకు ప్రభుత్వ బ్యాంకుల ఆర్థిక సహాయానికి చర్యలు ప్రకటించింది.

నేడు 91% ఎల్.పి.జి గ్యాస్ వినియోగిస్తున్న ధనవంతులకు 40వేల కోట్లు, అలాగే 84% విద్యుత్ వినియోగిస్తూ 37వేల కోట్లు, 49% కిరోసిన్ వినియోగిస్తూ 5వేల కోట్లు, 98% బంగారం మీద 4వేల కోట్లు, 92% రైల్వే ప్రయాణాలుపై 3వేల కోట్లు చొప్పున ధనవంతులకు రాయితీలు ఇస్తున్నారు. మరోవైపు ఈ బడ్జెట్‌లో రైతులు వాడే ఫెర్టిలైజర్స్‌పై 2వేల కోట్లు. ప్రజాపంపిణీ వ్యవస్థ మీద 5వేల కోట్లు ఆహార సబ్సిడీలు తగ్గించారు. పాఠశాల విద్యకు 2015-16లో 69,794 కోట్లు ఉండగా దాన్ని ప్రస్తుతం 63,826 కోట్లకు తగ్గించారు. ప్లానింగ్ కమీషన్ నిభంధనల మేరకు ఎస్.సి. సబ్‌ప్లాన్ 16% కేటాయించాల్సి ఉండగా 7% మాత్రమే కేటాయించారు. అలాగే గిరిజన సబ్‌ప్లాన్‌కు 8.6% కేటాయించాల్సి ఉండగా 4.4% మాత్రమే కేటాయించారు. ఎన్నికల ప్రణాళికలో రైతులకు పెట్టుబడిపై 50% అధనంగా ఆదాయం వచ్చేలా చర్యలు చేపడతామని ప్రకటించిన బిజెపి ఇపుడు రైతుల ఆత్మహత్యల ఊసే ఎత్తలేదు.

కార్పోరేట్లకు రాయితీలు, ప్రజలకు పన్నులు ఈ బడ్జెట్ సారాంశం.

(పెనుమల్లి మధు)

రాష్ట్ర కార్యదర్శి